ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY





తూర్పుగోదావరి
16
శనివారం 30 జూన్ 2018


# ఉపాధి అవకాశాల గని.. ఎంబీఏ







**జేఎన్టీయూకే:** ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు పలురంగాల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయని జేఎన్టీయూకే స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి.విజయకుమార్ తెలిపారు. వర్సిటీ, అనుబంధ కళాశాలల్లోని ఎంబీఏ కోర్సుకు సంబంధించిన వివరాలను ఆయన మాటల్లో తెలుసుకుందాం.

## ● ఎంబీఏ కోర్సుకు 60 సీట్లు

జేఎన్టీయూకేలోని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఎంబీఏ(మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) కోర్సులో సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో 60 సీట్లు ఉన్నాయి. వాటిలో 15శాతం అంటే 9 సీట్లను ఇండ్రస్టియల్ స్పాన్సర్డ్ విధానంలోను మిగిలిన సీట్లను ఐసెట్ ద్వారా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కన్వీనర్ కోటాలోనూ భర్తీ చేస్తారు. ఐసెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు 3 లేదా 4ఏళ్ల వ్యవధిగల ఏదైనా డిగ్రీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు అర్హులన్నారు. సీట్లను ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు.

## ● ఎంబీఏలో నాలుగు స్పెషలైజేషన్స్

జేఎన్టీయూకే పరిధిలోని 160 కళాశాలల్లో 10వేలకు పైనే ఎంబీఏ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఎంబీఏలో నాలుగు స్పెషలైజేషన్స్ ఉంటాయి.

1. హ్యూమన్ రిసోర్స్(హెచ్ఆర్)
2. మార్కెటింగ్
3. ఫైనాన్స్
4. సిస్టమ్స్ మేనేజ్‌మెంట్

## ● అమెరికా వర్సిటీతో ఒప్పందం

జేఎన్టీయూకే అమెరికాలోని మిచిగాన్‌లోగల సెంట్రల్ మిచిగాన్ విశ్వవిద్యాలయం(సీఎంయూ)తో ఉమ్మడి ఒప్పంద ఎంబీఏ కోర్సును నిర్వహిస్తున్నారు. ఈ కోర్సులో 18సీట్లు ఉంటాయి. వాటిని జీమ్యాట్(గ్రాడ్యుయేట్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్) ద్వారా భర్తీ చేస్తారు. ఈ కోర్సును మొదటి ఏడాది జేఎన్టీయూకేలోనూ రెండో ఏడాది సీఎంయూలోనూ పూర్తి చేస్తారు. ఎంబీఏ సర్టిఫికేట్‌ను సీఎంయూ ఇస్తుంది.

## ● బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్, మార్కెటింగ్‌లో అవకాశాలు

ఎంబీఏ పూర్తిచేసిన విద్యార్థులకు బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్, మార్కెటింగ్ రంగాలతోపాటు ఇతర రంగాల్లోను ఉద్యోగాలు లభిస్తాయి. ఎంబీఏ విద్యార్థులకు ఉద్యోగాల్లో ప్రారంభవేతనం రూ.20వేలు, అత్యధిక వేతనం రూ.80వేలు లభిస్తుంది.

## ● సబ్జెక్టుతోపాటు సాఫ్ట్ స్కిల్స్ అవసరం

ఎంబీఏ విద్యార్థులు సబ్జెక్టుతోపాటూ సాఫ్ట్ స్కిల్స్‌ను పెంచుకోవాలి. ట్యాలీ, ఎస్పీఎస్ఎస్ కంప్యూటర్ ప్రోగ్రాంలపై, ఆంగ్లభాషపై, పర్సనాల్టీ డెవలప్‌మెంట్, ప్రజంటేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించాలి.

- ఎంబీఏ విద్యార్థులకు పలు రంగాల్లో ఉద్యోగాలు
- జేఎన్టీయూకే స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగ ప్రోగ్రాం డైరెక్టర్ విజయకుమార్



